@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || గురువారం 07, నవంబర్ 2024 || పేజీలు: 04









## జనం మెచ్చిన జననేతలుగా..
# ఝాన్సీ యశస్వినిరెడ్డి

### ఉషస్సు తగ్గని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



- పాలకుర్తి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే నాలక్ష్యం: యశస్విని రెడ్డి
- యంగ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించనుంది..
- ప్రజా పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలే స్థానిక ఎలక్షన్లో విజయనందిస్తాయని నమ్మకంతో ముందుకు కదులుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06:

నియోజకవర్గం ఒకప్పుడు దొర పెత్తనాల కింద ప్రజలు గోసపడి, మాకు ఈపాలన వద్దు అనే విధంగా.. పోయిన సారి ఎన్నికల్లో గత పార్టీకి గట్టిగానే బుద్ధి చెప్పారు. ఈ క్రమంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే పనితీరు నచ్చక ఓటమి ఎరుగని ఆ ఎమ్మెల్యేను ఒకే దెబ్బతో రాజకీయ జీవితానికి సమాధి కట్టి,సరికొత్త రాజకీయానికి తెరలేపింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జి బాధ్యతలు తీసుకున్న ఝాన్సీ రెడ్డి పాలకుర్తి ప్రజల గోసను చూసి ఎలాగైనా దొర పాలనను సమాధి కట్టాలని దృఢ సంకల్పం నిశ్చయంతో ఝాన్సీ రెడ్డి ఏకబిగిన పార్టీ బాధ్యతల్ని తన భుజాన వేసుకొని పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను నాయకులను కలుపుకుపోతూ గెలుపుకు ప్రధాన కారణంగా ఝాన్సీ రెడ్డి ముఖ్య భూమికను పోషించింది. మిగతా 2లో..






## గ్లోబల్ సైబర్ సిటీగా
# హైదరాబాద్

- సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుంది
- సైబర్ నేరాలు కట్టడి చేయడానికి ప్రభుత్వం కృషి
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 2

## ఇది రైతు ప్రభుత్వం కాదు..
# రాబంధు ప్రభుత్వం

- రైతుబంధు ఎగబెట్టారు, రుణమాఫీ మోసం చేశారు
- కరెంటు సరఫరా సక్రమంగా లేక యాసంగి పంట వేసేందుకు రైతులు భయపడుతున్నరు
- రేవంత్ సర్కార్ చేతకానితనం రైతులకు నష్టాన్ని కలిగిస్తుంది
- రాఘవపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శన..
- మాజీ మంత్రి హరీశ్ రావు 2

**రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదు..**



## సర్వేకు ప్రజలు
# సహకరించాలి

- మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారు
- సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరుగుతుంది
- సాయంత్రం 5వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారు: మంత్రి పొన్నం ప్రభాకర్ 2

## 'రాహుల్' కులంతో
# మీకేం పని?

- రాహుల్ గాంధీ కులం తెలియాలంటే కులగణన చేపట్టాలని బీజేపీకి చురక
- కుల వివక్ష పోగొట్టడానికే తెలంగాణలో కులగణన చేపడుతున్న
- కులగణనతో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుంది..
- తెలంగాణ మంత్రి కొండా సురేఖ

వివరాలు 02లో..





## కులగణన పేరుతో కాంగ్రెస్
# మోసం చేస్తోంది

- బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21హామీలు నెరవేర్చారా..?
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి 2








# జనం మెచ్చిన జననేతగా ఝాన్సీ, యశస్విని రెడ్డి



## రాజకీయ వారసత్వానికి పునాది..

నిజానికి యశస్విని రెడ్డి గెలుపు కేవలం ఝాన్సీ రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం దీనికి ప్రజలు జేజేలు పలకడం గత ప్రభుత్వంపై విముఖత చూపించడం మొత్తానికి ఏండ్ల రాజకీయ ప్రస్తానానికి సమాధి కట్టి నూతన రాజకీయ వారసత్వానికి పునాది పడింది.. పాలకుర్తి నియోజకవర్గం లో అలాంటి అపార రాజకీయ అనుభవం ఉన్న ఝాన్సీ రెడ్డి కోడలిగా ఒకవైపు కుటుంబం బాధ్యతను చూసుకుంటూ మరోవైపు రాజకీయ అనుభవాన్ని అత్తింటి వారసత్వాన్ని ఎలాంటి నిందలకు చోటు ఇవ్వకుండా తనదైన శైలిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజకీయంలో సరికొత్త ప్రజా పాలనకు రూపుదిద్దింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలనను ఓర్వలేని కొంతమంది ముష్కర మూకలు అవాకులు చివాకులు విసిరినప్పటికీ ఓర్పుతో సహనంతో రాజకీయ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తూనే ఇంకోవైపు ప్రజా సంక్షేమం అభివృద్ధి ఇవి రెండు కళ్ళుగా భావించి నిజాయితీకి మారుపేరుగా ఝాన్సీ రెడ్డి ఒకవైపు ఉంటే ఇంకోవైపు ఎమ్మెల్యేగా అదే వారసత్వాన్ని మోసుకొస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆలోచనలకు గత రాజకీయ పార్టీలు కంగు తింటున్నాయి.

## కాంగ్రెస్ కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటున్నా..: ఝాన్సీరెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలలో కచ్చితంగా ప్రజలకు అందివ్వాలని సంకల్పంతోనే పాలకుర్తి నియోజకవర్గంలో యశస్విని రెడ్డి 500 గ్యాస్ సిలిండర్ పథకంలో అర్హులందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా పథకాన్ని అమలు చేస్తూ ఇంకోవైపు గృహలక్ష్మి పథకాన్ని 200 యూనిట్లకు వరకు ఉచితంగా రాయితీ కల్పిస్తున్న ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో మంచి పేరును సంపాదించుకొంది. ఇంకోవైపు పార్టీ కార్యకర్తలను నాయకులను ఎప్పటికప్పుడు వారి బాగోగులను చూసుకుంటూన్నా ఝాన్సీ రెడ్డి పార్టీని నియోజకవర్గం లో బలిష్టంగా తయారు చేస్తూ వస్తోంది.. యశస్సు తగ్గని యశస్విని రెడ్డి రేపటి సూర్యోదయానికి మెరుగులు దిద్దుతూ ప్రతి పనిలో ప్రజా సంక్షేమాన్ని ఆలోచనలో పెట్టుకొని స్వార్థం లేకుండా పనిచేస్తూ వస్తోంది.. ఇలా తెలంగాణ రాష్ట్రం అంతా ప్రజలంతా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణిస్తున్న దానికి సంతోషంగా ఉన్నదని మహిళలు నియోజకవర్గం లో సంతోషాన్ని పంచుకుంటుంటే గత పాలకుల నాయకులకు గుండెలు కుదేలవుతున్నాయి. ఇక ప్రజల వాదన వింటే పాలకుర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఏ పంచాయతీ అయినా సరే గత ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తన కార్యకర్తలకే పని చేసే విధంగా ఉండేదని ఇప్పుడు అలాంటి రాజకీయానికి సమాధి పడిపోయి ప్రజా పాలన వచ్చిన తర్వాత ప్రజలతో మమేకమవుతున్న యంగ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పనితీరుకు ప్రజలు అభినందిస్తున్నారు. ఇక ఇలాంటి రాజకీయ నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ వార్డు మెంబర్ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లలో కచ్చితంగా కాంగ్రెస్ హవా గట్టిగా కొనసాగుతుందని సంకేతాలు ఇప్పటికే పాలకుర్తి నియోజకవర్గం అంతా వ్యాపించింది.. ఎందుకంటే గత పాలన వ్యవస్థీకృత విధ్వంసంతో పాటు బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదనేది నగ్న సత్యం..ఇలాంటి తరుణంలో యశస్విని రెడ్డి ఉత్తమ ఎమ్మెల్యేగా ప్రజలతో మమేకమవుతూ వారి కష్టాలను తెలుసుకుంటూ గ్రామస్థాయి నుండి పార్టీ విజయానికి మెరుగులు దిద్దుతూ రాజకీయ సమరంలో రాటు తేదీన నాయకురాలిగా ఎదుగుతూ వస్తోంది..ఇక వైపు అత్త ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదాలతో పాటు కుటుంబ వ్యవస్థను ఒకవైపు చూసుకుంటూ ఇంకోవైపు ప్రజలే నా బిడ్డలు సమాజమే దేవాలయం అంటూ కొనసాగుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాబోయే స్థానిక ఎలక్షన్లో కచ్చితంగా కాంగ్రెస్ అధికారం తెచ్చిపెడుతుందని సంకేతాలు బలంగా వ్యాపిస్తున్నాయి. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకాలు అమలు విషయంలో పాలకుర్తి నియోజకవర్గంలో గ్యాస్ రాయితీ ఎక్కువగా ఇవ్వడం ద్వారా ప్రజల్లో స్పష్టత కలిగి అప్పటి ఎమ్మెల్యేకి ఇప్పటి ఎమ్మెల్యేకి తేడా ఏంటో తెలుసుకున్నారు. ఇక అలాగే రైతు రుణమాఫీ తో రైతులందరూ రుణమాఫీ పొందుకున్న వారు అందుకోబోతున్న వారు సైతం కచ్చితంగా అమ్మ మాకు చాలా సహాయం చేస్తుంది అని కొందరు అభిప్రాయపడితే మా ఇంటి ఆడబిడ్డ మాకు ఎమ్మెల్యేగా వచ్చింది.. అని సంబరపడిపోయే ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారు.. ఎక్కువగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలని పాలకుర్తి నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాలకు అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయ పదంలో దూసుకుపోయేలా చేస్తుందని పలువురు రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు.











# ఇది రైతు ప్రభుత్వం కాదు రాబంధు ప్రభుత్వం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06: సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదు అని దుయ్యబట్టారు. సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటాం అన్నారు కానీ ప్రభుత్వం సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు పండించిన వడ్లన్నీ దళారుల పాలయ్యాయి. రాఘవపూర్ గ్రామంలో 4-5 వేల క్వింటాళ్ల వడ్లు ఇప్పటికే స్థానిక రైస్ మిల్లులకు, మధ్య దళారులకు అమ్ముకున్న పరిస్థితి అని విచారం వ్యక్తం చేశారు. అబ్బుల దేవయ్య అనే రైతు 92 క్వింటాళ్ల వడ్లు కల్లంలో పోసి నెల రోజులు ఎదురు చూసి రూ. 1900 రూపాయాలు అమ్ముకున్నాడు. అంటే క్వింటాల్‌కి 420 రూపాయల నష్టం. కాంగ్రెస్ ఇస్తానన్నా బోనస్ తో కలిపితే రూ. 81,000 ఈ ప్రభుత్వం యొక్క చేతగానితనం వల్ల నష్టం జరిగింది అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎన్నో మాటలు చెప్పారు కనీసం ఒక్క మంత్రి అయినా వడ్ల కల్లాలకు పోయి ఏంటి పరిస్థితి అని చూస్తున్నారా బోనస్ ఇవ్వకుండా, వడ్లను కొనకుండా రైతులను అన్ని విధాలుగా నష్టం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని మండిపడ్డారు. ఇది రైతు ప్రభుత్వం కాదు రాబందు ప్రభుత్వం. రైతుల ఉసురు పోసుకుంటున్నావు, కన్నీళ్లు పెట్టిస్తున్నావు. రైతులకు భయం పట్టుకున్నది వడ్లు కొంటాడో కొనడో, కొంటే డబ్బులు వస్తాయో రావో అనే భయం పట్టుకుంది. మొదట రైతుల్లో ఆత్మవిశ్వాసం పెంచు, తక్షణమే 48 గంటల్లో కొన్న వడ్లకు డబ్బులు చెలించి రైతులకు కొంత ఊరటనివ్వు అని హరీష్ రావు సూచించారు. కలుపు కాకముందే రైతు బంధు పైసలు ఇచ్చేది కెసిఆర్, సకాలంలో ఎరువులందించి పంట కొయ్యకముందే గన్నీబ్యాగులు తెచ్చి మిల్లులకు టైఅప్ చేసి పంటను కొనేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రేవంత్ వచ్చాక రైతు బందు ఎగబెట్టిండు, బోనస్ బోగస్ చేసిండు, వడ్లు కొనే దిక్కులేని పరిస్థితి చేసిండు. రెండు లక్షలు రుణమాఫీ అన్నాడు రాఘవపూర్‌లో సగం మందికి మాఫినే కాలే అని ఆరోపించారు.

# సర్వేకు ప్రజలు సహకరించాలి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06: సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదదయం జీహెచ్ఎంసీ కార్యాలయం లో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు పబ్లిక్ సహక రించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17లక్షల 44వేల ఇళ్లు ఉన్నా యని.. సర్వే కోసం 87వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నా రు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19వేలకు పైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నా రు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు.

# వరంగల్‌లో మూడేండ్లలో ఎయిర్‌పోర్ట్ పూర్తి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06: వరంగల్‌లోని మాము నూరు విమానాశ్రయాన్ని త్వరతిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన మాము నూరు విమానాశ్రయంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తాత్కాలిక ఏర్పాట్ల కంటే భవిష్యత్తు అవ సరాలను దృష్టిలో పెట్టుకొని విమానాశ్రయ నిర్మా ణాన్ని పూర్తిచేయా లన్నారు. ప్రతి పదిహేను రోజులకు ఓసారి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని వెల్లడించారు. ఈ విమానాశ్రయాన్ని ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపో కలకు అనువుగా మార్చాలన్నారు. వరంగల్‌లో రామప్ప, భద్రకాళి, వెయ్యి స్థంబాల గుళ్లు ఉన్నాయని, వాటితో పాటు కాకతీయ కట్టడాలు, టెక్స్ టైల్ పార్క్.. ఇలా వీటన్నింటి అవసరాలకు అనుగుణంగా మాము నూరు విమానా శ్రయ నిర్మాణం ఉండాలన్నారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి వచ్చి విమానాశ్రయ పనులను తాను పరిశీలిస్తానన్నారు.

# కులగణన పేరుతో..

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06: సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఆనాడు కేసీఆర్ మోసం చేస్తే... ఇప్పుడు కులగణన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసే ప్రయ త్నాలు చేస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండి పడ్డారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని, కానీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కులగణన చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలను నెరవేర్చారా? అని ప్రశ్నిం చారు. నాంపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్ నెర వేర్చకుండా కులగణన అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనుక లోగుట్టు ఏమిటో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోర్టుల పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారని నిలదీశారు. రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కులగణన చేపడుతు న్నారని విమర్శించారు.

# గ్లోబల్ సైబర్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 06: సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 (హ్యాక్ 2.0)ను జ్యోతి ప్రజ్వలన చేసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనం తరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని మంత్రి అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవ కాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమా నికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భం గా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సై బర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది.